ప్రజాశక్తి

శుక్రవారం 3 మే 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

దాచూరి రామిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఎంవిఎస్.శర్మ

ప్రభుత్వ విద్యావిధానాన్ని కాపాడుకుందాం

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు
- యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు దాచూరికి నివాళి

ప్రజాశక్తి-బాపట్ల

దాచూరి ఆశయాలను కొనసాగిస్తూ.. ప్రభుత్వ విద్యావిధానాన్ని కాపాడుకుందామని పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు పేర్కొన్నారు. యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా బాపట్లలో ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో స్మారకోపన్యాస సభ, రాష్ట్ర విద్యాసదస్సు ఘనంగా నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె.జోజయ్య, మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్ఎస్‌ప్రసాద్ పాల్గొన్నారు. తొలుత రామిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావిధానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రామిరెడ్డి జీవిత విశేషాలను తెలియజేశారు. అన్ని అంశాల్లో మనకు ఆదర్శనీయుడని కొనియాడారు. శర్మ రామిరెడ్డి పోరాట పటిమను గుర్చి తెలియజేశారు. ప్రజా స్వామ్య విధానానికి ప్రాధాన్యత తగ్గతుందని అన్నారు. విద్యావంతులుగా మనం ఆలోచించాలని అన్నారు. అనంతరం ▶ 2లో

కష్టనష్టాలు పెంచెన్..

- పింఛన్ కోసం బ్యాంకుల వద్ద వృద్ధుల పడిగాపులు
- మినిమం బ్యాలెన్స్ పేరుతో పింఛన్ డబ్బుల్లో కోత..
- లబోదిబోమన్న లబ్ధిదారులు

మార్కాపురంలోని ఎస్‌బిఐలో బ్యాంకర్ చుట్టూ చేరిన పింఛన్ లబ్ధిదారులు

ప్రజాశక్తి-ఒంగోలు, మార్కాపురం.

ఎన్నికల సమయంలో పింఛన్‌దారులకు కష్టనష్టాలు ఎక్కువయ్యాయి. బ్యాంకు ఖాతాల్లో పింఛన్ డబ్బులు పడిన వృద్ధులు, ఇతర లబ్ధిదారులు బ్యాంకుల వద్ద మండేఎండలో పడిగాపులు కాస్తున్నారు. దీనికి తోడు బ్యాంకుల్లో దీర్ఘకాలికంగా లావాదేవీలు జరపని ఖాతాల్లో మినిమం బ్యాలెన్స్ పేరుతో పింఛన్ డబ్బుల్లో కోత పడటంతో వృద్ధులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో బ్యాంకుల వద్ద వృద్ధులు గురువారం పడిగాపులు కాశారు. ఒక్కసారిగా పింఛన్‌దారులు బ్యాంకుల వద్దకు రావడంతో కొన్ని బ్యాంకులు కిక్కిరిశాయి వద్దులు వందలాదిగా రావడంతో అన్ని బ్యాంకుల్లో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఏ బ్యాంకు చూసిన వద్దులే కనిపించారు. బ్యాంక్ అధికారులు కూడా మిగిలిన పనులన్నీ ఆపి వద్దులకు పింఛన్లు ఇచ్చే పనిలోనే ఉన్నారు.

యర్రగొండపాలెంలో పడిగాపులు కాస్తున్న వృద్ధులు

వాలంటీర్ వ్యవస్థతో మొన్నటి వరకు గడప దాటకుండా పింఛన్ తీసుకున్న వద్దులు.... గుమ్మం దాటి బ్యాంకు వద్దకు వెళ్లాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు నడవలేని వద్దులు ఇతరుల సాయంతో ఆటోల్లో, మోటార్ సైకిల్‌పై బ్యాంకులకు చేరుకుంటున్నారు.

పింఛన్ డబ్బుల్లో కోత..

మినిమం బ్యాలెన్స్ లేకపోతే బ్యాంకులు ఛార్జీలను వసూలు చేస్తుంటాయి. ఇంటి వద్దే పింఛన్ ఇస్తుండటంతో చాలా కాలం పాటు వృద్ధులకు బ్యాంకుల వైపు చూడలేదు. ఖాతాలను పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో పింఛన్ డబ్బులు రూ.3 వేలు ▶ 2లో

ప్రజాస్వామ్య వ్యవస్థలో..

ఓటు విలువ అమూల్యం

- అందరూ ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి
- కలెక్టర్ దినేష్‌కుమార్

'సంకల్పం' కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మానవహారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు విలువ అమూల్యమైందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ.ఎస్.దినేష్‌కుమార్ అన్నారు. అర్హులైన మహిళలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటింగ్‌లో మహిళల భాగస్వామ్యం పెంచేలా వారి కోసం 'స్వీప్' నోడల్ అధికారుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక జే.యం.బి. చర్చి సెంటర్లో ప్రత్యేకంగా నిర్వహించిన 'సంకల్పం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని దేశాలలో మహిళలకు ఓటు హక్కు లేని రోజుల్లోనే మన దేశంలో మహిళలకు కూడా రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, దీనిని గమనించి అర్హులైన మహిళలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డబ్బు, ఇతర ప్రలోభాలకు లొంగకుండా, మెరుగైన భవిష్యత్తు కోసం సమర్ధవంతమైన నాయకులకు ఓటు వేయాలని సూచించారు. అందుకే పోలింగ్ రోజైన మే 13ను సెలవుదినంగా ప్రకటించినట్లు చెప్పారు. ఆ రోజున ఖచ్చితంగా ఓటు వేయడంతో పాటు అర్హులైన ఇతరులు కూడా

ఓటు వేయాలని కోరుతున్న కలెక్టర్

తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడలో మహిళలు మూలస్తంభాలు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ఈ సందర్భంగా మహిళలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వేయటానికి తామెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని తొలిసారి ఈ అర్హత సాధించిన విద్యార్థినులు ఈ సందర్భంగా ఆసక్తి ప్రదర్శించారు. ఓటు ప్రాధాన్యం, వినియోగించుకోవలసిన ఆవశ్యకంపై ఈ సందర్భంగా నిర్వహించిన బుర్రకథ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా ఈ కోణంలో రూపొందించిన వీడియోలను కలెక్టర్ ఆవిష్కరించారు. స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటామనే సూచికగా రంగురంగుల బెలూన్లను ఆయన ఎగురవేశారు. కచ్చితంగా ఓటు వేస్తామని సందేశం ఇచ్చేలా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింటును కలెక్టర్ ఆవిష్కరించి ఫొటో దిగారు. మెప్మా మహిళలు, వివిధ కాలేజీల విద్యార్థినులు, అంగన్వాడి సిబ్బంది, వివిధ రంగాల్లోని ▶ 2లో

మార్కాపురంలో నువ్వా.. నేనా..?

6లో ▶

టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ

6లో ▶

తెలుగుదేశంతోనే అభివృద్ధి..

- ఎన్నికల ప్రచార సభలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ స్వామి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

తెలుగుదేశం పార్టీతోనే కొండేపి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కొండపి శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు టంగుటూరు మండలం, వల్లూరు, సూరారెడ్డిపాలెం, వాశేపల్లిపాడు, శివపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఈ గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, సంవత్సరానికి మూడు సిలిండర్లు చొప్పున అందజేస్తామని వివరించారు. తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కామని విజయకుమార్, చదలవాడ చంద్రశేఖర్, బెల్లం జయంతిబాబు, వెంకట్రావు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో చేరిక

వైసిపి శింగరాయకొండ గ్రామ పంచాయతీ నాయకులు గంజి సుబ్బారావు శాసనసభ్యులు డాక్టర్ స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన ఆధ్వర్యంలో కాలనీకి చెందిన పలు కుటుంబాలు కూడా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

కష్టనష్టాలు పెంచెన్..

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం బ్యాంక్ ఖాతాలో పడిన కొద్ది సేపటికే దీర్ఘకాలంగా వాడని, మినిమం బ్యాలెన్స్ కన్నా తక్కువ నగదు ఉన్న ఖాతాల్లో డబ్బులన్నీ కోత పడ్డాయి. ఒక్కో లబ్ధిదారులకు రూ.500 నుంచి రూ.2200 కూడా మినిమం బ్యాలెన్స్, జిఎస్‌టి, ఇతర ఛార్జీల పేరుతో కట్ చేశారు. వచ్చే రూ.3 వేలలో సగానికి పైగా కోత పడటంతో లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల్లో పింఛన్ డబ్బులు వేసి.. మా పొట్టకొట్టారని వాపోయారు.

ప్రభుత్వ విద్యావిధానాన్ని కాపాడుకుందాం..

(మొదటిపేజీ తరువాయి)

అద్దంకి మండల ఉపాధ్యాయులు జగన్నాథం బాబూరావు, ప్రభావతి దంపతుల కుమారుడు రాహుల్‌ని సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించినందుకు ముఖ్య అతిథులు సత్కరించారు. అనంతరం జిల్లాలోని అన్ని మండలాలలో ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు విలువ అమూల్యం

(మొదటిపేజీ తరువాయి)

మహిళలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని మానవహారం నిర్మించారు. మహిళలు ప్రదర్శించిన కోలాటం ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్లు రవి, జ్యోతి, ఒంగోలు ఆర్డీవో సుబ్బారెడ్డి, మెప్మా పి.డి. తేళ్ల రవికుమార్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, స్టెప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, డి.ఆర్.డి.ఎ.పి. డి. వసుంధర, డి.టి.సి. ఆర్.సుశీల, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీరాణి, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధన లక్ష్మి, జిల్లా స్పందన విభాగ సూపరింటెండెంట్ నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, విజిలెన్స్ ఆఫీసర్ ఝాన్సీ, ఇతర మహిళా అధికారులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణానికి చెందిన పెరుమాళ్ల సత్యవతి అనే మహిళ రక్తహీనత కారణంగా మార్కాపురం శ్రావణి హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఆమెకు ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కాగా యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్‌ను సంప్రదించారు. స్పందించిన ఆయన గురువారం సొసైటీ సభ్యుడు షేక్ యూనుస్‌ను వెంట తీసుకెళ్లి మార్కాపురం శ్రావణి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పెరుమాళ్ల సత్యవతికి రక్తం అందించి ప్రాణదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తమాసు సుబ్రహ్మణ్యం, పఠాన్ ఇమ్రాన్ ఖాన్, పెరుమాళ్ల సుబ్రహ్మణ్యం, షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కరణం గీత

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలో ఐటిఐ కాలనీ, ఎస్సీ కాలనీ రామనగర్లో గురువారం వైసిపి అభ్యర్థి కరణం వెంకటేష్ భార్య కరణం గీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీరాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని గడప గడపకూ వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసిఎస్ మండల ఇన్‌ఛార్జి లేళ్ల శ్రీధర్, బుల్లిబాబు, రంగారావు, రవి కుమార్, బాబు (పాస్టర్), బ్రహ్మయ్య, గోపి, క్రాంతి కుమార్, రాజా, దంతం హనుమంతు, చల్లా జనార్దన్‌రావు, కర్ణ లక్ష రావు, బట్ట శ్రీను, రాంబాబు, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి, మద్దులూరి సీతమహాలక్ష్మి, వాసిమల్ల బ్రదర్స్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వారితో అశోక్‌రెడ్డి

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలో టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం మాగుటూరు గ్రామ పంచాయతీకి చెందిన 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి అశోక్‌రెడ్డి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అశోక్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన నల్లబోతుల చిన్న చెన్నకేశవులు, నల్లబోతుల లింగయ్య, నల్లబోతుల వెంకటయ్య, నల్లబోతుల బాలచెన్నయ్య, నల్లబోతుల రాములు, పోతనపల్లి పెద్ద రామలింగయ్య, పోతనపల్లి చిన్న రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

భర్త కోసం భార్య ప్రచారం

ప్రజాశక్తి-వేటపాలెం

ప్రచారం నిర్వహిస్తున్న ఆమంచి సుజాత

ఇండియా వేదిక అభ్యర్థి ఆమంచి కృష్ణ మోహన్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన భార్య ఆమంచి సుజాత గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ రావూరుపేట, వేటపాలెం పంచాయతీలోని మెయిన్ సెంటర్ చుండూరులంక తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆమంచి కృష్ణమోహన్ గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు.

ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా ఎంవీఎస్ శర్మ

ప్రజాశక్తి-వేటపాలెం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎంవిఎస్ శర్మను ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఫుల్ అడిషనల్ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానన్నారు. మొన్నటిదాకా ఎంపీడీవోగా పని చేసిన చింతల రూతమ్మ ఉద్యోగ విరమణ చేశారు. దీంతో ఆఫీస్ సూపరింటెండెంట్ గా ఉన్న ఎంవిఎస్ శర్మ ను ఇన్చార్జ్ ఎంపిడిఓగా నియమించారు. గతంలో కూడా సంవత్సరం పాటు ఇంచార్జ్ ఎంపీడీవోగా శర్మ విధులు నిర్వహించారు.

కొండయ్య కుమార్తె ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని దేశాయిపేట నీలకంఠాపురంలో గురువారం ఎన్నికల క్యాంపెయిన్‌ను నిర్వహించారు. ఈ క్యాంపెయిన్‌లో మద్దులూరి మాలకొండయ్య కుమార్తె గోరిపర్తి శివనారాయణదేవి రానున్న ఎన్నికలలో చీరాల అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, బీసీ డిక్లేషన్ ద్వారా వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చీరాల తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యను, బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకు కిలో అత్యధిక ధర రూ.296

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి గురువారం చిలకపాడు గ్రామ రైతులు వేలం కేంద్రానికి 1322 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 1138 బేళ్ల కొనుగోళ్ల జరిగాయి. వివిధ కారణాలతో 184 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.296 పలుకగా అత్యల్ప ధర రూ.215 పలికింది. సరాసరి కిలో ధర రూ.259.56 పలికింది. వేలంలో 21 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

హెలీప్యాడ్‌ను పరిశీలించిన ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు

హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ముత్తుముల

పట్టణంలో శుక్రవారంనాడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభ ఉండటంతో, ఒంగోలు రోడ్డులోని హెచ్‌పి పెట్రోల్ బంకు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌ను గిద్దలూరు టిడిపి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి పరిశీలించారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాయుమార్గం ద్వారా గిద్దలూరు చేరుకొని అక్కడి నుంచి జయరాం లాడ్జి వద్దకు ర్యాలీగా వచ్చి బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. రేపు జరిగే బహిరంగ సభలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేలాది మంది తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట జడ్పీటీసీ సభ్యుడు బుడతా మధు సూదన్ యాదవ్, కుప్ప రంగసాయి, ముత్తుముల కృష్ణ కిషోర్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి. నెం: 64/2023

పెద్దింటి చంద్రకళ .... పిటీషనర్

వర్సెస్

కూర్మారాయుని వీరాంజనేయులు .... రెస్పాండెంట్

ఇందు మూలముగా పత్రికా ముఖంగా తెలియజేయుట ఏమనగా పై నెంబరు దావాలో పిటీషనర్/వాది అయినటువంటి పెద్దింటి చంద్రకళ రెస్పాండెంట్/ప్రతివాదిఅయినటువంటి కూర్మారాయుని వీరాంజనేయులుపై విడాకుల కొరకు హెచ్.ఎం.ఓ.పి. 64/2023 ద్వారా దావా దాఖలు చేయగా కోర్టు వారి ద్వారా ప్రతివాది అయిన కూర్మారాయుని వీరాంజనేయులుకు ఎన్ని పర్యాయ ములునోటీసులు జారీ చేసిననూ ప్రతి స్పందన లేనందుల వలన ఈ నెల అనగా 12-04-2024వ తేదీన ప్రతివాది/రెస్పాండెంట్ హాజరు కొరకు వాయిదా ఉన్నందున మీరు తప్పని సరిగా మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి యందు హాజరు కావలసినదిగా కోర్టు వారు ఆదేశించి యున్నారు. అట్లు రాని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

ఇట్లు
నూతలపాటి దేవరాజ్
న్యాయవాది, మార్కాపురం

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 67/2023

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Piduguralla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

Moshe Manike & Other
.... **Opponents**

To
1. Moshe Manike, S/o.Chinna Galaiah, aged about: 32years, Occ: Business, R/o.Rentapalli, Pullacheruvu, Prakasam,A.P.
2. Thirunagiri Atchaiah, S/o.Venkateswarlu, aged about 53 years, Occ:Work Inspector, R/o.Near Intel Public School,NSP Colony, Pereherla, Chinapalakaluru, Guntur, A.P.
3. Tellamekala Anjaiah,S/o.Venkanna, aged about 29 years, Occ:Business, R/o.Rentapalli, Pullacheruvu, Prakasam, A.P.
4. Manike Subbulu, S/o.Chinna Galeaiah, aged about 48 years, Occ:Business, R/o.Rentapalli, Pullacheruvu, Prakasam, A.P.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 16-05-2024

Hence, you are hereby informed to appear before this court on 16-05-2024 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.

సి.పి.సి. ఆర్డర్ 21 రూల్ 54
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. 14/2021
ఇన్
ఓ.ఎస్. 1/2019

రాళ్లభండి వెంకటమౌనిక ...... డి.హెచ్.ఆర్

వర్సెస్

పడుచూరి రమేష్‌బాబు .... జె.డి.ఆర్

జె.డి.ఆర్
పడుచూరి రమేష్‌బాబు,
తండ్రి: శ్రీమన్నారాయణ మూర్తి,
వయసు: 50 సం॥, హిందూ, రియల్ ఎస్టేట్ వ్యాపారం, నివాసం: డోర్ నెం: 3-28, 3వ వార్డు, బగ్గరపు వారి వీధి, (గోకుల్ వీధి) మార్కాపురం.

పై నెంబరు ఇ.పి.లోని డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తం ఇ.పి. షెడ్యూలు ఆస్తిని జప్తు చేసి వేలం వేయుటకు ఇ.పి.ని డి.హెచ్.ఆర్ దాఖలు చేసియున్నది. అయితే సి.పి.సి ఆర్డర్ 21 రూల్ 54 నోటీసు నీకు పలుమార్లు పంపగా అవి నీకు ముట్టని కారణము చేత ఈ పేపరు నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 09-05-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనగలరు. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 09-05-2024

మార్కాపురం ఎస్.బి.కె.డి.కె.వి.ప్రసాదరావు
అడ్వకేట్,మార్కాపురం.

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.574/2019
OS NO.196/2014

వేంపాటి అచ్చిరెడ్డి వగైరాలు ... పిటిషనర్స్

V/s

వేంపాటి తిరుపతమ్మ వగైరాలు ... రెస్పాండెంట్స్

రెస్పాండెంట్స్ 103,106,107,110,119 మరియు123:

R103) మూలే ఆది లక్ష్మమ్మ, W/o వెంకటేశ్వర్లు R/o కొనకనమిట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.
R106) వేంపాటి చిన నారాయణరెడ్డి S/o వెంకటరెడ్డి, R/o కొనకనమిట్ల గ్రామం, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.
R107) ఉడుముల సావిత్రమ్మ, W/o యెర్రయ్య R/o కొనకనమిట్ల గ్రామం, మండలం, ప్రకాశం జిల్లా.
R110) వెన్నా పుల్లమ్మ, W/o చంద్రారెడ్డి, R/o కొనకనమిట్ల గ్రామం,మండలం,ప్రకాశం జిల్లా.
R119) పుట్లూరి రామకోటిరెడ్డి, S/o బ్రహ్మయ్య R/o పుట్లూరివారిపల్లి, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.
R123) చిన్నపురెడ్డి కోటమ్మ, W/o తిరుపతి రెడ్డి, R/o పుట్లూరివారిపల్లి, కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున పిటిషనర్స్ మీపై పిటిషన్ పరిహార నిమిత్తం పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 09-05-2024 నకు వాయిదా వేసినారు. గాన మీరు వాయిదా రోజు ఉదయం 10.30గంటలకు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలియచేసుకొ నగలరు. లేని యెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 09-05-2024

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
మానం రామాంజనేయులు,
వాది తరపు న్యాయవాది,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9032270354**

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the Judgment Dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **VIJAY KUMAR B N (BOMMAJI NIRAN JAN VIJAY KUMAR)**

Name of the Political Party : **TELUGUDESAM**

(Independent candidates should write "Independent" here)

Name of the Election : **ASSEMBLY**

Name of the Constituency : **107-SANTHANUTHALAPADU (SC)**

I, VIJAY KUMAR BN (BOMMAJI NIRANJAN VIJAY KUMAR) (Name ofcandidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	Hon'ble Judicial First Class Magistrate Court, Addanki.	CC. No.-NIL- Crime No. 220/2023 of Martur Police Station. Dt. 19.09.2023	Under Investigation	Sections 143, 188, 341 r/w 149 IPC On 19.09.2023 at 11.10 hrs at TDP Party Camp Office at Isukadarsi Village of Martur Mandal, Bapatla District, there is case of unlawful assembly and disobedience of the orders of section 30 Police Act and gathering the people to commit an offence of common object of breaching of piece, law and order and causing obstructions and wrongfully restraining the people by conducting the rally and procession with the vehicles on the road
2.	Hon'ble Special Excise Court, Ongole	CC.NO.-NIL- , Crime 260/2023 of Chimakurthy Police Station Dt. 16.09.2023	Under Investigation	188, 341, 143, r/w 149 IPC. On 16.09.2023 at 19:00 hrs on Chimakurthy Bus Stand center to Chimakurthy Town alleging that myself and some others, taking out the procession Candle Rally without taking any permission and there by violated the rules by way of stopping the vehicles on the road.
3.	Hon'ble III'd Addl Judicial First Class Magistrate Court, Ongole.	CC. No.-NIL- Crime 864/2021 of Ongole Taluka, Police Station. Dt.11.11.2021	Under Investigation	143, 341, 269, 270, 188 r/w 34 IPC 32 PA-1861. On 11.11.2021 at 21:15 hrs at Throvagunta Village, Ongole Mandal alleging that myself and others gathered around two thousand people and caused obstruction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID-19 Disease And Fur ther Violated AP Police Act Rules.
4.	Hon'ble IIId Addl. Judicial First Class Magistrate Court, Ongole.	CC. No.-NIL- Crime 863/2021 of Ongole Taluka, Police Station. Dt.11.11.2021	Under Investigation	143, 341, 269, 270, 188 r/w 34 IPC 32 PA-1861. On 11.11.2021 at 20:15 hrs at Maddiralapadu Village N.G. Padu Mandal alleging that myself and others gathered around two thousand people and caused obstruction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID-19 Disease\ and further violated AP Police Act Rules.
5.	Hon'ble Special. Excise Court, Ongole	CC. No.-NIL- Crime 224/2021 of NG Padu Police Station. Dt. 10.11.2021	Charge Sheet filed on 13.01.2024	341, 269, 270, 290, r/w 149 IPC, 32 PA-1861. On 10.11.2021 at 15:30hrs near Ommevaram cross road alleging that myself and others violated the Model code of conduct and negligently to spread infection of disease and stopped the traffic and conducted a meeting and violating the conditions of any license granted by the Concerned authorities

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
	NIL	NIL	NIL

Sd./- **VIJAY KUMAR BN**

MLA'contesting Candidate, TDP, 107 - Santhanuthalapadu (SC) AC-AP, Elections-2024

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme CourtWP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union ofIndia &Anr.)

Name and Address of Candidate : **RAVINDRANADH TAGORE GERA 8-50, DAGGUBADU VILLAGE,** KARAMCHEDU MANDAL BAPATLA DISTRICT

Name of the Political Party : **INDEPENDENT**

(Independent candidates should write

Name of the Election : **General Elections of Legislative Assembly, Andhra Pradesh State-2024**

Name of the Constituency : **104-PARCHUR ASSEMBLY CONSTUENCY,**

I, Sri. Ravindranadh Tagore GeraS/o Gera Koteswara rao, a candidate for the abovementioned election, declare for public information and following details about my criminalantecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	JFMC, Prchur	1.Cr.No.78/2021 2.Cr.No.120/2021 3.Cr.No.38/2022 4.Cr.No.78/2022 5.Cr.No.161/2023 6.Cr.No.104/2023	Cases are Pending	He was figured as A3, came their abused his daughter and asending moter cycle took her to alre bridge and committed her one hour than Ravindranath tagore took his her house and advise to marry A1.
1.	2nd ADJ Court Ongole	SC. NO .64/2022	Appearance	Pending Case (For examination) Threatening the witneses in pocso case.

Sd./- **(RAVINDRANADH TAGORE GERA)**

104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

సార్వత్రిక సమరం

సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం

ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

టిడిపి తీసుకొస్తున్న సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరమని ఎంఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని అన్నారు. మండలం లోని ముప్పవరం గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈనెల 13న జరుగునున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర విభజన అనంతరం రూ.16వేల కోట్ల రెవెన్యూ లోటు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు పరుగులు పెట్టించారని గుర్తు చేశారు. ఐదేళ్ల చంద్రబాబు పాలనలో ఒక్క రూపాయి కూడా విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు పెంచ లేదని గుర్తు చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా తెలంగాణ 43శాతం ఇస్తే ఆంధ్రాలో కూడా 43శాతం ఫిట్మెంటు ఇచ్చామని అన్నారు. ఉద్యోగుల వయోపరిమితిని 58 నుండి 60 ఏళ్లకు పెంచామన్నారు. టీచర్లను బ్రాంది షాపు

రవికుమార్‌కు పూలతో ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

ల దగ్గర కాపలా పెట్టిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డిని అన్నారు. టిడిపి హయాంలో 11 డిఎస్సీలు నిర్వహించామని అన్నారు. చంద్రబాబు 8డిఎస్సీలు ఇస్తే, జగన్‌రెడ్డి దిగిపోయే మూడు నెలల ముందు నోటిఫికేషన్ హడావుడి గా చేశారని అన్నారు. చిన్నపిల్లలను చదువుకు దూరం చేసి స్కూళ్లను మూసివేసిన జగన్‌రెడ్డికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. ప్రజల ఆస్తులను లాక్కు నేందుకే రాష్ట్రంలో తరతరాలు నుంచి కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ వ్యవస్థను తొలగించి జగన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ చట్టం తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ చట్టం అమలైతే అధికారుల నిర్ణయమే తుది నిర్ణయమని, ప్రజలకు కోర్టుకు వెళ్లే అధికారం కూడా ఉండదని అన్నారు. వైసిపి నేతలకు ఎవరిల్లు నచ్చిన, పొలం వచ్చిన అధికారుల వద్దకు వెళ్లి వారి పేరుపై రాయించుకుంటారని అన్నారు. ప్రజల ఆస్తుల ఒరిజినల్ పత్రాలు జగన్ వద్ద పెట్టుకొని మనకు జిరాక్స్ పేపర్లు ఇస్తారని అన్నారు. అనంతరం కొండమంజులూరు గ్రామానికి చెందిన సందిపోగు జాన్, సందిపోగు సత్య వర్ధన్, సందిపోగు పెద్ద యాకోబు, పవన్, ఇర్మియ, కొమ్మూరు జాన్, కమలాకర్ లకు చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ముప్పవరం గ్రామానికి చెందిన కామేపల్లి వీరరాఘవయ్య స్వామి, సుమన్, రాయపూడి స్వామి, వాసు మరో 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరందరికీ గొట్టిపాటి రవికుమార్ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గుర్రం ఆదిశేకర్, అమర్తపూడి ఏసోబు (చిన్న), ఇంటూరి పూర్ణచంద్రరావు, జగన్మోహన్రావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎంపి అభ్యర్థి కృష్ణప్రసాద్ కూతురు

అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే..

ప్రజాశక్తి- సంతమాగులూరు

టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి బాపట్ల ఎంపీ అభ్యర్థి టి కృష్ణ ప్రసాద్ కుమార్తె స్నేహ తెలిపారు. మండలంలోని పాత మాగులూరు గ్రామ ఎస్సీ కాలనీలో ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బాపట్ల ఎంపిగా తన తండ్రి కృష్ణప్రసాద్, అద్దంకి ఎంఎల్‌ఎగా గొట్టిపాటి రవికుమార్‌ను గెలిపించాలని కోరారు. ఆమెకు కాలనీవాసులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ వై ఎలమంద, చేవూరి వాసురెడ్డి, సర్పంచి జిర్రా విజయ్ బాబు, గుమ్మా జ్యోతి, జనసేన నాయకులు చెల్లా వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి జావీద్ అన్వర్

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని కాంగ్రెస్ ఎంఎల్‌ఎ అభ్యర్థి సయ్యద్ జావీద్ అన్వర్ తెలిపారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి నేతత్వంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభోవం రాబోతుంద న్నారు. కాంగ్రెస్ గెలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంద న్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీగా ఈదా సుధాకరరెడ్డి, ఎంఎల్‌ఎగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి, బొగ్గు రామిరెడ్డి, శీలం రామకృష్ణారెడ్డి, నూతలపాటి దేవరాజ్, కొమ్ము డేవిడ్, షేక్ సలాం, ఇస్మాయిల్, మొహమ్మద్ అలీ, సయ్యద్ మహబూబ్ షరీఫ్, సిపిఎం నాయకులు జవ్వాజి రాజు, నాగరాజు, లోకేష్, సిపిఐ నాయకులు పెద్దన్న, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

ఆనందబాబుకు జనసేన నేతల ఘన స్వాగతం

టిడిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు గురువారం కొల్లూరు మండలం లంక గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పెసరలంక, ఆవులవారిపాలెం, గాజులంక, క్రీస్తుపురం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో పత్రాలను అందజేశారు. పెసర్లంకలో జనసేన నాయకులు ఆనందబాబుకు గజమాలతో స్వాగతం పలికారు. ఎంఎల్‌ఎగా తనతో పాటు బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి పూస రాజేష్, మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూధన ప్రసాద్ పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ ఏలూరి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోని చింతగుంపల్లి, కడవకుదురు గ్రామాల్లో టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఏలూరు సాంబశివ రావు సుడిగాలి పర్యటన చేశారు. రాష్ట్రం బాగుపడాలంటే అవినీతి వైసిపి ని ఓడించాలని కోరారు. టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పేదల కు న్యాయం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఐదేళ్ల కాలంగా పంచాయతీ వ్యవస్థను, సర్పంచ్ల అధికారాలను నిర్వీర్యం చేశారని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో అవినీతి, అరాచకం రాజ్యమేలిందని అన్నారు. ఇవన్నీ పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలకు చెప్పారు. స్థానికంగా ఉన్న దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. గ్రామంలో గడపకు తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. గ్రామాల్లో మహిళలు, యువకులు ఏలూరికి ఘన స్వాగతం పలికారు. ఆయనతోపాటు స్థానిక నాయకులు పొద వీరయ్య, బత్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఏలూరి సాంబశివరావు

యద్దనపూడి : గ్రామంలో టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మొదట సాయి బాబ గుడిలో పూజలు చేశారు. ఇంటి ఇంటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. కార్యాలయంలో స్థానిక ఎస్‌సి, బిసి కాలానీలకు చెందిన పలువురు టిడిపిలో చేరారు వారికి ఆయన టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గొట్టిపాటి రాంబాబు, రావిపాటి సీతయ్య, వింజనంపాడు మాజీ సర్పంచ్ వజ్జ సుబ్బారామ్మయ్య, యద్దనపూడి సర్పంచ్ రేణుక బాలకోటేశ్వరరావు, పూనూరు మాజీ సర్పంచ్ బి సాంబశివరావు, కృష్ణ, వెంకట స్వామి, మాజీ సొసైటీ ప్రసిడెంట్ పెరవలి శ్రీనివాసరావు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలీలతో ఆత్మీయంగా నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికల ప్రచారంలో భాగంగా వ్యవసాయ మహిళా కూలీలు, ఆటో డ్రైవర్లతో టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ రాజు గురువారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని హైదర్‌పేట, సత్యవతిపేట, తూర్పు పిన్నిబోయిన వారి పాలెం ప్రాంతాల్లో ఆయన విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు, వ్యవసాయ మహిళా రైతు కూలీల సాధక బాధలు తనకు తెలుసని అన్నారు. మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట టిడిపి ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణను వివరించారు. ఆటో డ్రైవర్లకు అవసరమైన పథకాల ద్వారా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. టిడిపికి ఓటేసి ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపిగా టి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, టీడీపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలు, ఆటోడ్రైవర్లతో నరేంద్ర వర్మ

టిడిపి కూటమిదే విజయం

ఎంఎల్‌ఎ అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపి, జనసేన కూటమిదే విజయమని, నియోజకవర్గంలో పసుపు జెండా హాట్రిక్ విజయం సొంత చేసుకోబోతుందని ఎంఎల్ ఎ అనగాని సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈనెల 13న జరిగే ఎన్నికల సందర్భంగా పట్టణంలో గురువారం ప్రచారం నిర్వహించారు. టిడిపి కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రచారంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి ఆశీర్వదించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో వైసిపి విఫలమైందని అన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలు, యువకులు, రైతులు, నిరుద్యోగులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించే కరపత్రాలు అందజేశారు. ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపీగా కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పంతాన్ని మురళీధరరావు, వెనిగళ్ళ సుబ్రమణ్యం, జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, ధర్మ తేజ, గొట్టిపాటి మహేష్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో అనగాని సత్యప్రసాద్

లంక గ్రామాల్లో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం సుగ్గులంక, చింతలంక, గాజులంక గ్రామాల్లో వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో లంక గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగటానికి మరోసారి జగన్మోహన్‌రెడ్డిని సిఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. పేదల పార్టీగా ఉన్న వైసీపీ పట్ల ఇప్పటికే నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు పూర్తి మద్దతు తెలిపారని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ప్రచారంలో అశోక బాబు తదితరులు

సార్వత్రిక సమరం

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. పొన్నలూరు మండల పరిధిలోని రాజోలుపాడు, మంగినంపాడు, అగ్రహారం గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలంటే వైసిపి అధికారంలోకి రావాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు రావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పెన్షన్ల కోసం వద్ధులు అవస్థలు పడుతున్నారని, అందుకు కారణం చంద్రబాబు నాయుడేనని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. గత 10 సంవత్సరాలుగా కొండపి నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి గెలవకపోవడం వల్ల అభివద్ధి పూర్తిస్థాయిలో ఆగిపోయిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కొండపి

వైసిపిలో చేరిన వారితో మంత్రి ఆదిమూలపుసురేష్

ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలిపించుకోవడం ద్వారా కొండపి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుందన్నారు. చంద్రబాబు అబద్దాల మేనిఫెస్టోను చూసే ప్రజలు మోసపోవద్దని తెలిపారు. ఈ సందర్భంగా రాజోలుపాడు ఎస్‌సి కాలనీకి చెందిన 10 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. నాలి వంశీ ఆధ్వర్యంలో మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. అదేవిధంగా రాజోలు పాడులో 11 కుటుంబాల వారు వైసిపిలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తండ్రికి మద్ధతుగా తనయుడి ప్రచారం...

కొండపి : అంబేద్కర్ ఆశయాలను తూచ తప్పకుండా ఆచరిస్తున్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఆ వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని మంత్రి సురేష్ తనయుడు ఆదిమూలపు విశాల్ తెలిపారు. మండల కేంద్రమైన కొండపిలో తన తండ్రి సురేష్‌కు మద్దతుకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా విశాల్ మాట్లాడుతూ వైసిపి పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొండపి నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి

టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి విజయకుమార్

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని చదలవాడ, కేశినేనివారిపాలెం గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరిస్తే సంతనూతలపాడు నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాలు తెచ్చినట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు. ఈ కారక్రమంలో కన్వర్ ఇన్‌ఛార్జి గుమ్మడి సాయిబాబా, నాయకులు కాకర్ల లక్ష్మి వరప్రసాద్ , షేక్ ఖజావలి , దివి పున్నారావు , అప్పల కుమార్ స్వామి , దాసరి సురేష్ ,గంగిశెట్టి నాగేశ్వరరావు, నాగరాజు, ఎంపిటిసి శివకష్ణ, కొంజేటి ధనుష్, ఇంటూరి శ్రీనివాసరావు, కొమ్మినేని రమేష్ ,నెప్పల శివ , మాజీ ఎంపిపి వీరయ్యచౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్, స్వర్ణ కిషోర్ , నాగరాజు, గోవిందు ,తోట అంజి, శేషగిరిరావు, వేణుగోపాల్ ,రాఘవరావు, గోవిందు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న విజయకుమార్

ఆదరిస్తే.. అభివృద్ధి చేస్తా : గొట్టిపాటి

ప్రజాశక్తి-దర్శి

సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆదరిస్తే దొనకొండను అభివృద్ధి చేసి చూపుతామని టిడిపి కూటమి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దొనకొండ మండల పరిధిలోని ఇండ్ల చెరువు, భూమనపల్లి, రుద్రసముద్రం, లక్ష్మీపురం, పోలేపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ వైసిపి పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని తెలిపారు. గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తెలిపారు. తనను గెలిపే నియోజకవర్గంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో దర్శి ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు ఎంపీఆ మాగుంట శ్రీనివాసులరెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి దర్శి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి పమిడి రమేష్, టిడిపి మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వర రావు, నాయకులు వెంకన్నచౌదరి, కందుల నారపురెడ్డి, వల్లపునేని వెంకటస్వామి, మోడి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో గొట్టిపాటి లక్ష్మి, పమిడి రమేష్

వైసిపి జెండా ఎగురవేద్దాం : వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

చీరాల నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగురవేసేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని వైసిపి చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ తెలిపారు. చీరాల పట్టణంలోని 18వ వార్డు, బోయినవారిపాలెం, పిట్టువారి పాలెం గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో అనేక పథకాల రూపొందించి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఉన్న పథకాలతో పాటు మరిన్ని పథకాలను నూతన మేనిఫెస్టోలో పొందుపరిచి అన్ని వర్గాల వారికి అండగా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వాడరేవు చిన్నబరపలో 50 కుటుంబాల వారు వెంకటేష్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహేష్, బులియ్య, ప్రసాద్, కాశీరావు, ప్రసాద్, గోపి, అన్నవరం, రాంబాబు, చిన్న, మహేష్, సురేష్, శ్రీను, జగదీష్, నాగరాజు, రాజు, బుజ్జి, ప్రసాద్, రాజు, ఆనంద్, ప్రసాద్, గోపి, రామకృష్ణ, శ్రీను, కాశీరావు, రాజు, ఆనంద్, కోటి, ప్రసాద్, చోటు, బాల పాల్గొన్నారు. అదేవిధంగా చీరాల మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో చెమిటి బాలు, బొగ్గవరపు సుబ్బయ్య, మేడా ప్రసాదు, చుండూరి రామ్ సాయి, అమర సురేష్, అమరాశివ, పువ్వాడ హరికష్ణ, సుమన్, సుబ్రహ్మణ్యం, పువ్వాడ రామ్మూర్తి వారి బ్రదర్స్, బొగ్గవరపు రంగనాయకులు, అమర శ్రీనివాసరావు, పచ్చిపులుసు నరేంద్ర పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో కరణం వెంకటేష్

వైసిపిలో చేరిన వారితో మంత్రి నాగార్జున

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - మద్దిపాడు

మండల పరిధిలోని దొడ్డవరం గ్రామానికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. ఎంపిపి వాకా అరుణా కోటిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి నాగార్జున వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపిలో చేరిన వారిలో వల్లెపు అదియ్య, వల్లెపు రమణయ్య, వల్లెపు నాగయ్య, వల్లేపు వెంకటేశ్వర్లు, శ్రీను కత్తి నరేష్, కాకి అంకమ్మరావు, తమ్మిశెట్టి శివ, తమ్మిశెట్టి గోవిందు, కుంచాల శ్రీను ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరికి చెందిన పలువురు బధిరులు గురువారం టిడిపిలో చేరారు. టిడిపి కనిగిరి నియోజక అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేశారు. అదేవిధంగా సిఎస్‌పురం మండలం బోయమడుగుల పంచాయతీ పరిధిలోని వెంకటాయచెరువుకు చెందిన 21 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. వెలిగండ్ల మండలం గన్నవరం పంచాయతీ పరిధిలోని గండ్లోపల్లికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న పసుమర్తి సుధాకర్

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి- శింగరాయకొండ

కాంగ్రెస్‌పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజక వర్గ అభ్యర్థి పసుమర్తి సుధాకర్ రావు తెలిపారు. శింగరాయ కొండ పంచాయతీ పరిధిలోని బైరాగి మాన్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో లేనందువలన ప్రత్యేక హోదా రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే రైతులకు రుణమాఫీ, ప్రత్యేక హోదా, ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం, కేజీ టు పీజీ వరకూ ఉచిత విద్యనందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా ఈదా సుధాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు కెజి. మస్తాన్, సిపిఐ నాయకులు కె. వీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్‌కె.నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా : ఈదా

ప్రజాశక్తి -కనిగిరి

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భూదందాలు, అవినీతి అక్రమాలలో కూరుకుపోయిన, చందనం స్మగ్లింగ్ ఆరోపణలను ఎదుర్కొంటున్న సానికేతరుడైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టడం దారుణమన్నారు. జిల్లాలో ఎన్ని మండలాలు ఉన్నాయో చెప్పలేని వ్యక్తి, అభివద్ధి ఏమి చేస్తాడని తెలిపారు. చంద్రగిరిలో పనికిరాని చెత్త మన జిల్లాలో ఎలా పనికొస్తుందన్నారు. నిన్నటి వరకూ వైసిపి కొనసాగి నేడు టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న స్థానికేతరుడైన మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఐదు పర్యాయాలుగా ఎంపీగా పనిచేసినప్పటికీ జిల్లాకు వనగూర్చింది ఏమీ లేదని విమర్శించారు. జిల్లాపై అవగాహన కలిగి ప్రజా సమస్యల పరిష్కారానికి కషి చేసే స్థానికులను పాలకులుగా ఎన్నుకుంటే ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి, సిపిఐ నాయకులు జిపి.రామారావు, జి.బాలిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఈదా సుధాకర్ రెడ్డి

పామూరు : కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీల రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమి లేదని ఇండియా వేదిక ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఈదా సుధాకర్ రెడ్డి తెలిపారు. పామూరులో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్‌పార్టీ కనిగిరి అసెంబ్లీ అభ్యర్థి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసీపీ ప్రభుత్వాలను ఓడించాలన్నారు. ఈ సభలో సిపిఎం, సిపిఐ నాయకులు కె. మాల్యాద్రి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ : కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరు స్తుందని, సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే దొనకొండను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ అభ్యర్థి పి. కొండారెడ్డితో కలిసి దొనకొండలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టును సాధించలేక పోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా చేశారని ఎద్దేవా చేశారు. బిజెపికి తొత్తులుగా మారి విభజన చట్టంలోని ఒక్క హామీలను అమలు చేయలేదని విమర్శించారు. దర్శి నియోజకవర్గానికి సాగర్ నీరు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. ఒక్క అవకాశం ఇచ్చి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మీకు అందుబాటులో ఉండి దొనకొండలో విమానాశ్రయం, మెగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. దొనకొండ ప్రాంత అభివృద్ధికి బాధ్యతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. సిపిఎం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య మాట్లా డుతూ రాష్ట్రంలోని టీడీపీ, వైసీపీ పార్టీలు బిజెపికి తొత్తులుగా మారి ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చక పోగా వారిపై పెనుభారాలు మోపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం దర్శి డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వై.కోటయ్య, సిపిఎం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వికలాంగురాలి వివాహానికి ఆర్థిక సహకారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్‌లో గత రెండు సంవత్సరాల నుంచి ఆశ్రయం పొందుతున్న చీరాలకు చెందిన దుర్గాంజలి పుట్టుకతోనే మూగ, చెవుడు వికలాంగురాలు. ఈమెకు వివాహం పెద్దల సమక్షంలో నిర్ణయించారు. వివాహ ఖర్చుల నిమిత్తం ప్రవాస భారతీయుడు చంద్ర కొలపునేని ఆర్థిక సహకారంతో రూ.20 వేల చెక్‌ను సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ ఎస్కే.సర్దార్‌బాషా చేతులమీదుగా గీతాంజలి అన్న రాజశేఖర్‌కి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్దార్‌బాషా మాట్లాడుతూ దుర్గాంజలి వివాహం చేసుకొని మంచి జీవితం గడపాలని, ఆమెకి తమ ట్రస్టు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్దార్‌బాషా

వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు నీలాయపాలెం పొలిమేరలో వేంచేసియున్న శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణ మహో త్సవం గురువారం వైభవంగా నిర్వహించారు ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పురోహితుడు శిష్టా లక్ష్మి కాంతయ్య శతజయంతి సందర్భంగా ఆయన కుమారుడు, పురోహితుడు శిష్టా పాండురంగయ్య , సంజనాలక్ష్మి దంపతులు శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం అత్యంత వైభవంగా గోవిందనామస్మరణల తో కళ్యాణ ఘట్టం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అనంతరం విద్యుత్ కాంతులతో గ్రామోత్సవం నిర్వహించారు. కళ్యాణ ఘట్టం దాతగా తూమాటి అనసూర్య, పీసయ్య, భక్తయ్య, వెంకట్రావు, సుబ్బారావు, నరసింహారావు, ఆలయ ధర్మకర్త సంజనాలక్ష్మి పాల్గొన్నారు.

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మార్కాపురంలో.. నువ్వా.. నేనా..!

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలో పోటీ నువ్వా... నేనా అన్న రీతిలో పోటీ జరుగుతోంది. వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు, టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డిల మధ్యనే తీవ్ర పోటీ నెలకొంది.

మార్కాపురం శాసనసభ నియోజకవర్గంలో 29 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. వీరిలో వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు, టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సయ్యద్ జావీద్ అన్వర్ పోటీలో నిలిచారు. మిగిలిన చిన్నా చితక పార్టీలతో పాటు స్వతంత్రులుగా మొత్తం 29 మంది పోటీలో మిగిలారు. వైసిపి-టిడిపి మధ్యనే పోటీ జరగనుంది. మార్కాపురం నియోజకవర్గం వైసిపికి కంచుకోటగా ఉంది. టిడిపి మాత్రం ప్రస్తుత ఎన్నికల్లో జెండా ఎగురవేయాలనే పట్టుదలతో ఉంది. వైసిపి-టిడిపి అభ్యర్థుల సామాజిక వర్గాలు వేర్వేరుగా ఉండటంతో ఏ వర్గం ఓటర్లు ఎటువైపు ఉంటారనేది చర్చగా మారింది. ఆర్యవైశ్య సామాజిక వర్గం నుంచి వైసిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు బరిలో నిలిచారు. రెడ్డి సామాజికవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డి పోటీలో ఉన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో 2,12,070 మంది ఓటర్లలో రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు మెజార్టీగా ఉన్నారు. రెడ్డి సామాజిక వర్గం ఓటర్లు45 వేల వరకు ఉండొచ్చని అంచనా. ఆర్యవైశ్య సామాజిక వర్గం ఓటర్లు 24వేల వరకు ఉన్నారు. రెడ్డి సామాజిక వర్గం అత్యధికంగా గత ఎన్నికల వరకు వైసిపికి మద్దతుగా నిలిచింది. ఆర్యవైశ్యులు మెజార్టీగా టిడిపికి మద్దతుగా నిలిచారు. ప్రస్తుత ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకే సామాజికవర్గం కాకపోవడంతో తీర్పు ఎలా ఉండబోతోందోనని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. వైసిపి అభ్యర్థి అన్నా వెంకటరాంబాబు రాజకీయాల్లోకి రాకముందు నుంచీ మార్కాపురం ప్రాంతంలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. కరవు కాలంలో ఉచితంగా నీటి సరఫరా చేశారు. పేద విద్యార్థులను ఉన్నత చదవులు చదివించారు. ఉదార స్వభావం కలిగిన వ్యక్తిగా రాంబాబుకు పేరుంది. దీనికి తోడు వైసిపి బలంతో గెలుస్తామనే ధీమాతో రాంబాబు ఉన్నారు. టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి పలుమార్లు ఓటమి పాలయ్యాడు. 2009లో మాత్రమే ఎమ్మెల్యేగా గెలవగలిగారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. సానుభూతి పనిచేస్తుందని భావిస్తున్నాడు. నియోజకవర్గంలో మెజార్టీ ఓట్లు కలిగిన సామాజిక వర్గం కావడంతో కందుల నారాయణరెడ్డి ఆ సామాజిక వర్గం కొంత సానుకూలత ఉంటుందనే ఆలోచనలో ఉన్నారు. ఏది ఏమైనా వైసిపి... టిడిపి... మధ్య నువ్వా... నేనా... రీతిలో పోటీ జరగనుందని రాజకీయ నేతల విశ్లేషణ...!

అన్నా వెంకట రాంబాబు

కందుల నారాయణరెడ్డి

టిడిపి, వైసిపి కార్యకర్తల ఘర్షణ

ప్రజాశక్తి-మేదరమెట్ల

మేదరమెట్లలో గాంధీనగర్‌లో వైసిపి నాయకుడు వైవి. భద్రారెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటనలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. తమ ప్రాంతంలో సమస్యలు ఉన్నాయని, వాటిని తీర్చడం లేదు కాబట్టి తమ వీధికి రావడానికి వీలు లేదంటూ టిడిపి నాయకులు అడ్డుకున్నారు. రోడ్డుపై వస్తాం, పోతాం మమ్మల్ని ఆపడానికి మీరెవరని వైసిపి వారు ప్రశ్నించడంతో గొడవ మొదలైంది. చివరకూ చేతులు,చేతులు కలడవంతో ఓ మహిళకు, మరో పురుషునికి స్వల్ప గాయాలయ్యాయి.

అప్పుల బాధతో డ్రైవర్ ఆత్మహత్య

ప్రజాశక్తి- శింగరాయకొండ

అప్పుల బాధ తాళ లేక ఓ ఆటో డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శింగరాయకొండలో బుధవారం వెలుగు చూసింది. ఎస్ఐ టి. శ్రీరామ్ కథనం ప్రకారం... కుంచాల శ్రీకాంత్(35) అనే వ్యక్తి లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కాళ్లకు దెబ్బలు తలిగాయి. దీంతో ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నాడు. మద్యానికి అలవాటు పడి కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు. తహశీల్దారు కార్యాయలం వెనుక ఓ రూంను అద్దెతీసుకొని ఆటో తిప్పుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆటోకు నెలావారీ కిస్తీ చెల్లించక పోవడంతో ఫైనాన్ సిబ్బంది ఆటోను తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండు,మూడు రోజుల తర్వాత స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించగా మతదేహం బాగా ఉబ్బి దుర్వాసన వెదజల్లుతోంది.మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక టిప్పర్ స్వాధీనం

ప్రజాశక్తి-కొండపి

ఇసుక అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ పట్టుకున్న మైనింగ్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకుంది. ఒంగోలు మైనింగ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... జరుగుమల్లి మండలం చతుకుపాడు వద్ద పాలేటి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీంతో అధికారులు దాడులు నిర్వహించారు. కామేపల్లి వద్ద ఇసుక టిప్పర్ స్వాధీనం చేసుకున్నారు. టిప్పర్ డ్రైవర్ ఎలాంటి పత్రాలు లేవు. దీంతో ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి టిప్పర్‌ను కొండపి పోలీసు స్టేషన్‌లో తరలించారు. ఈ దాడుల్లో సెబ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దాచూరికి ఘన నివాళి

ప్రజాశక్తి-పామూరు

ఉపాధ్యాయ వత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి దాచూరి రామిరెడ్డి అని యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్ తెలిపారు. స్థానిక యుటిఎఫ్ కార్యక్రమంలో దాచూరి రామిరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా దాచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎం.శ్రీనివాసరాజు, పి. తిరుపతిరెడ్డి, గురునాథ ప్రసాద్,కె.ప్రసాద్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- కొత్తపట్నం

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తురకపల్లి నాగలక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన కొత్తపట్నంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తాని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు ఎంపీగా ఈదా సుధాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి దాసరి సతీష్ బాబు, డివిజన్ అధ్యక్షులు శ్రీను, కరీం, యూత్ కాంగ్రెస్ నాయకురాలు మహిమ కుమారి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

బాలినేని సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక 13వ డివిజన్ కబాడి పాలెంకు చెందిన 20 టిడిపి కుటుంబాల వారు గురువారం వైసిపి నాయకులు దారా జంక్షన్‌రావు ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వైసిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చవల వెంకటేశ్వర్లు, పంది ఎలీషా, అంగలకుర్తి సుబ్బారావు, చంద్రశేఖర్, దాసరి రత్నం, శీలం సుబ్బారావు, తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. 13వ డివిజన్ వైసిపి నాయకులు పిల్లి ప్రభాకర్‌రావు, పంది హెన్రీ, సందీప్,సిమోన్, పృద్వీ, యరజర్ల రమేష్ పాల్గొన్నారు.

7, 8 డివిజన్ల నుంచి..

7, 8 డివిజన్లు కమ్మపాలెం, తూర్పు క్రిస్టియన్‌పాలెం నుంచి టిడిపికి చెందిన 100 కటుంబాల వారు గురువారం వైసిపి నాయకులు దారా జంక్షన్‌రావు ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. వారిని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బాలినేని సమక్షంలో వైసిపిలో చేరుతున్న నాయకులు

నేడు, రేపు మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

టిడిపి ఒంగోలు పార్లమెంటు కూటమి అభ్యర్థి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి శుక్ర, శనివారాలలో జిల్లాలోని పలు ప్రాంతాలలో జరిగే ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటకు గిద్దలూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు గిద్దలూరు పట్టణంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. శనివారం ఉదయం 8 గంటలకు ఒంగోలు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. 10 గంటలకు దర్శి పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుడితో కలిసి బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2గంటలకు ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం ఐదు గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రి ఏడు గంటలకు ఒంగోలులోని కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

5న ఆర్యవైశ్యుల సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నియోజకవర్గంలోని ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం ఈనెల ఐదోతేది ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ఎ1 ఫంక్షన్‌హాలులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని ఆర్యవైశ్య నాయకుల సమావేశం గురువారం ఒంగోలులో నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ ఐదో తేదిన ఒంగోలు నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో వైసిపి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చేవిరెడ్డి బాస్కర్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశానికి నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులంతా తరలిరావాలని కోరారు.

పింఛన్ లబ్ధిదారులకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని వివిధ ప్రాంతాలలో బ్యాంకుల వద్ద పింఛన్ తీసుకునేందుకు వచ్చి క్యూలైన్లలో ఉన్న లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం మజ్జిగ, మంచినీరు అందజేశారు. టిడిపి కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మజ్జిగ, మంచినీరు అందించిన వారికి పింఛన్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

మజ్జిగ అందజేస్తున్న టిడిపి నేతలు

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India &Anr.)

Name and Address of Candidate : **GOVINDU KONDURI**
3-136, RUDRAMAMBAPURAM,
MOTUPALLI, CHINNAGANJAM MANDAL
BAPATLA DISTRICT

Name of the Political Party : **INDEPENDENT**

Name of the Election : **General Elections of Legislative Assembly, Andhra Pradesh State-2024**

Name of the Constituency :**104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.**

I, Sri. Govindu Konduri S/o Somaiah, a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	ADJ Jr Civil Court Chirala	Cr.No. 86/2015 Cr.No.67/2017	Examination	1.Cr.No. 86/2015 U/s 323,509 r/w IPC 2. Cr.No.67/2017 U/s 323,324,143 r/w 149 of IPC Bet and abusing the complaint Using Criminal Force and Modest of the women Bet and Causing bleeding injury to the complaint
2.	2 nd ADJ Court Nellore	Cr.No.69/2016	Examination	1.Cr.No.69/2016 U/s 147,323,354,506 r/w 149 of IPC Selling the Ganja
3.	Not applicable	Cr.No. 124/2023 Bapatla Rural Ps	Under Investigation	Cr.No. 124/2023 U/s 20(6), (ii)(B) r/w 8(B) NDPS ACT

Sd./- **(GOVINDU KONDURI)**

104-PARCHUR ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH.

ANNEXURE 47

FORMAT C-1 TO C8 AND CA

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of India & Anr.)

Name and Address of Candidate : **KONDRU KIRAN KUMAR, S/ODANAIAH, R/O.D.No.5-9-1/2,**
Jayanthipeta, Perala, Chirala
Municipality -523157.

Name of the Political Party : **INDEPENDENT**

(Independent candidates should write

Name of the Election : **Elections to house of people**

Name of the Constituency :**15-Bapatla Parliamentary constituency.**

I, Kondru Kiran Kumar, (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	VII Addl Dist and Sessions Judge Court Ongole SCSPL 51/2021	Cr.No.336/2019 II Town police Station 22-12-2019	Pending Trial	143,147,148,307, r/w 149 IPC, 3(2) 9va) SCST POA Act Kondru kiran and others alleged to have insulted the complain by abusing by caste name and assaulted him with iron rod on his head with intention of murdered him
2.	JC.C.No.139/2017 Addl. Jr. Civil Judge Court	143,452,427,323, 506, r/w 34 IPC 26-12-2018	Pending trial	143,452,427,323,506, r/w 34 IPC on 26.12.2018 at about 3.00 pm Dileep and 2 others beat the complainant with hands and legs after that when he was proceeding to Karamchedu another 15 members surrounded him and beat him with hands and legs

(2) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
NIL AND HENCE NOT APPLICABLE			

Sd./- **KONDRU KIRAN KUMAR,**

MLA CONTESTING CANDIDATE, CHIRALA

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024 (GENERAL)

ఎన్నికల నిర్వహణలో

మైక్రో అబ్జర్వర్లు ఎంతో కీలకం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

క్షేత్రస్థాయిలో పనిచేసే మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల సంఘానికి కళ్లు, చెవులు వంటి వారని జిల్లాకు వచ్చిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె మోహతా అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు గురువారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో నిర్వహించిన రెండో విడత శిక్షణా కార్యక్రమంలో వారు పాల్గొని పలు సూచనలు చేశారు. చౌరాసియా మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటను జరగకుండా నిబంధనల ప్రకారం పోలింగ్ జరుగుతుందో లేదో మొత్తం ప్రక్రియను పరిశీలించాల్సిన బాధ్యత మైక్రో అబ్జర్వర్లుపై ఉందన్నారు. ఈవిషయంలో మైక్రో అబ్జర్వర్లు ఇచ్చే నివేదిక ఎంతో కీలకమని చెప్పారు. మాక్ పోలింగ్ నిర్వహించే తీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మోహతా మాట్లాడుతూ నిర్దిష్ట సమయంలోపై మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలో నిర్వహించవలసిన విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మైక్రో అబ్జర్వర్ల విధులు, పోలింగ్ కేంద్రంలో వివిధ సందర్భాలలో నిర్వహించే వివిధ కార్యకలాపాలపై ఈసందర్భంగా వారు ప్రత్యేక వీడియోలను ప్రదర్శించి పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన అవసరం

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఈవిఎంల మేనేజ్‌మెంట్, ఎన్నికల నిర్వహణ, వాటికి సంబంధించిన నివేదికల రూపకల్పనపై పిఓలకు, ఏపిఓలకు పూర్తి స్థాయి అవగాహన అవసరమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. సంతనూలపాడు నియోజకవర్గం లోని వీరికి గురువారం చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్థానిక రిటర్నింగ్ ఆఫీసర్ అయిన జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడో విడత శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో పోలింగ్ సామాగ్రివని తీసుకునేటప్పటి నుంచి పోలింగ్ ముగిశాక వాటిని రిసెప్షన్ సెంటర్‌లో అప్పగించేంత వరకు పాటించాల్సిన నిబంధనలపై ఈ తరగతులలో అవగాహన కల్పించామన్నారు. ఈ విషయాలపై ఎన్నికల సంఘం రూపొందించిన వివిధ విడియోలను కూడా తరగతి గదులలో ఉన్న టివిలలో ప్రదర్శించి వారికి వివరించామన్నారు. ఆయా విషయాలలో సందేహాలు ఏమైనా ఉంటే మాస్టర్ ట్రైనర్ల ద్వారా నివృతి చేశామన్నారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలలో సమాంతరంగా ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధుల నిర్వహణలో అవసరమైన అన్నీ సదుపాయాలను వీరికి కల్పిస్తున్నామని చెపాపరు. శుక్రవారం నుంచి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఉపయోగించే ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియ చేపడతామని కలెక్టర్ చెప్పారు. ఈసందర్భంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వెంట ఆ నియోజకవర్గంలోని ఏఆర్‌ఓలు ఉన్నారు.

ప్రచారంలో సినీ హీరో నిఖిల్

టిడిపి అభ్యర్థి కొండయ్యను గెలుపించండి

- సినీ హీరో నిఖిల్
- దేవాంగపురిలో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-చీరాల

తన మామయ్య, టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్యకు ప్రజలం దరూ మద్దతు ఇచ్చి గెలిపించాలని సినీ హీరో నిఖిల్ అన్నారు. బుధవారం మండలంలోని దేవాంగపురిలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దేవాంగపురి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సిద్దార్థ్ నిఖిల్ దేవాంగపురి గ్రామాన్ని సందర్శించి చేనేత కార్మికులతో కొద్ది సేపు మాట్లాడి మగ్గాలు సందర్శించారు. ముఖ్య అతిథిగా సీనియర్ టిడిపి నాయకులు సిద్ధి బుచ్చేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి కొండయ్య కుమారుడు మహీధర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అవసరం వచ్చినా, కష్ట సమయంలో ఆదుకుంటామని భరోసా ఇస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పధ్వీలలిత మోహన్, సజ్జా రేణుక, బాలానందం, దున్న చిన్నారావు, నాసిక శివాజీ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికే 'సూపర్ సిక్స్'

బాపట్ల టిడిపి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-బల్లికురవ

ప్రచారం చేస్తున్న టిడిపి ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్

కులమతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలుచేసి.. ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతామని బాపట్ల తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని బల్లికురవ మండలం, కొమ్మన మాదిగపల్లి, వైదన మాదిగపల్లిలో గురువారం కృష్ణప్రసాద్ ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలు పంచి.. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బాపట్ల పార్లమెంట్ నుంచి టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎంపి అభ్యర్థి గా పోటీ చేస్తున్నానని కృష్ణప్రసాద్ తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి ఆయన ప్రజలకు వివరించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. పేదింటి పిల్లలు ఉన్నత చదువులు చదివి సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండాలనే సంకల్పంతో ఇంట్లో ఎంతమంది చదువుకున్నా సరే ప్రతి ఒక్కరికీ సంవత్సరానికి రూ.15 వేలు అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతామన్నారు. గ్రామాలు అభివద్ధి చెందేందుకు సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రచారం చేస్తున్న దామచర్ల హిమబిందు

'దామచర్ల' బంధువుల ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు మరదలు డాక్టర్ దామచర్ల హిమబిందు, కుమార్తె దామచర్ల అనీషా లక్ష్మి, సోదరి గుత్తా మాధవి, గుత్తా కీర్తన మరియు మాగుంట శ్రీనివాసులురెడ్డి కుటుంబసభ్యులు ఒంగోలులోని 18వ డివిజన్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెరువుకొమ్ము పాలెం, మదర్ థెరిస్సా కాలనీ, యస్సీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కి, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటాం..

- ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ - ఉద్యోగ విరమణ చేసిన ఎస్‌ఐకి సత్కారం

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఎస్‌ఐను సత్కరిస్తున్న ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్

ప్రజల భద్రత కోసం, నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ తెలిపారు. పోలీసు శాఖలో చేరి గత 42 సంవత్సరాల కాలం పోలీసు శాఖలో విశేష సేవలు అందించి ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ జమ్ముల కృష్ణుడుని గురువారం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ అంటేనే ఎంతో కఠినంగా ఉంటుందన్నారు. సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవాపతకం మరియు రివార్డులు అందుకోవటం అభినందనీయమన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డీపీఓ ఏవో సులోచన, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఆర్‌ఐ సీతారామిరెడ్డి, పిసిఆర్ ఎస్సై సారాకుమారి, ఆర్ ఎస్సై రాజేష్ శేఖర్, ఏఆర్ ఎస్‌ఐ తిరుపతి స్వామి, సిబ్బంది మరియు ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-దొనకొండ

ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న బూచేపల్లి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దరిశి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం దొనకొండ మండలంలోని లక్ష్మీపురం, రామాపురం, పెద్దన్నపాలెం, చిన్న గుడిపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని పూలు చల్లుతూ స్వాగతాలు పలికారు. గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయితేనే ఎస్సీ, బీసీ, మైనార్టీలకు సమన్యాయం జరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో జగన్ రెండవసారి తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. దొనకొండ మండలాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేసేందుకు తన వంతు కషి చేస్తానన్నారు. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారంలో విస్తతంగా పర్యటించారు. కార్యక్రమాలలో ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి, మాజీ జెడ్పిటిసి గొంగడి శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిటీసీ ఆంజనేయులు, ఏడుకొండలు, మాజీ వైసీపీ కన్వీనర్ కాకర్ల కష్ణారెడ్డి, నాయకులు యాకోబు, హుస్సేన్, తిరుపతిరెడ్డి, ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

సేవకులుగా పనిచేస్తాం..

దర్శి నియోజకవర్గానికి తాము సేవకులుగా పనిచేసి అన్ని విధాల ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తామని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం దర్శిలోని వారి నివాసంలో వేమల్ గ్రామానికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. వీరికి కండువా కప్పి.. శివప్రసాద్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. దర్శి మండలం, తాణాచలం గ్రామానికి చెందిన వారు కూడా వైసిపిలో చేరారు.